## క్లుప్తంగా

### ఎంపీడీఓ విధుల్లో అసిస్టెంట్ కలెక్టర్



రాధికాగుప్తాకు స్వాగతం పలుకుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమాదేవి

**వైరారూరల్:** వైరాలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బాధ్యతలను అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం స్వీకరించారు. శిక్షణలో భాగంగా ఆమె పది రోజుల పాటు ఎంపీడీఓ విధులు నిర్వర్తించనుండగా, తొలుత ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆర్.రమాదేవి ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ రాధికగుప్తా రెబ్బవరంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి మాట్లాడారు. ఎంపీఓ జ్యోత్స్నాదేవితో పాటు రవికుమార్, మాధవ్, వుంద్రు శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గానికి డీఎంఎఫ్‌టీ నిధులు

**సత్తుపల్లిరూరల్:** నియోజకవర్గంలోని ఐదు మండలాలకు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.54 కోట్లు డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సత్తుపల్లి మండలంలో 36 సీసీరోడ్లకు రూ.1.50 కోట్లు, వేంసూరు మండలానికి 41 సీసీరోడ్లకు రూ.1.59 కోట్లు, పెనుబల్లి మండలంలో 62 సీసీరోడ్లకు రూ.2.93 కోట్లు, కల్లూరు మండలంలో 85 సీసీరోడ్లకు రూ.3.99 కోట్లు, తల్లాడ మండలంలో 49 సీసీరోడ్లకు రూ.2.15 కోట్లు, అదేవిధంగా కల్లూరు మండలం లింగాల, చెన్నూరు, పాత ఎర్రబోయినపల్లికి రూ.4 కోట్లు, వేంసూరు మండలంలోని అమ్మపాలెం–మర్లపాడు బీటీరోడ్డుకు రూ.4 కోట్లు, తల్లాడ మండలం మంగాపురం–నారాయణపురం బీటీ రోడ్డుకు రూ.2.80 కోట్లు, కుర్నవల్లి–పుణ్యపురం బీటీ రోడ్డుకు రూ.2.10 కోట్లు, కల్లూరు మండలం పెద్దకోరుకొండి–పోచారం బీటీరోడ్డుకు రూ.2 కోట్లు, సత్తుపల్లి మున్సిపాలిటీలో స్టేడియం నిర్మాణానికి రూ.5 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.3 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు

### ఎమ్మెల్యే పర్యటన

**కల్లూరు:** కల్లూరు పట్టణంలోని మంగళవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ మేరకు పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలువురు బాధితులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.ఇస్మాయిల్, సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, నాయకులు కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, దేవరపల్లి భాస్కర్ రావు, మేకల కృష్ణ, కట్టా అర్జప్ప, ఆజ్మీరా జమలయ్య, పోట్రు కిరణ్, బానోత్ బాలు, దార్ల నరసింహారావు, ఏనుగుల అంజి, రామువరపు ప్రసాద్, మల్లాది బసవయ్య పాల్గొన్నారు.

### ఆయుర్వేద వైద్య శిబిరం

**ఏన్కూరు:** మండల పరిధిలోని బురదరాఘవాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి శంకర్ మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్యశాలలో అన్ని వ్యాధులకు అవసరమైన మందులు ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణోతు కృష్ణప్రియ, ఆయుర్వేద ఫార్మాసిస్ట్ యస్ అరుణ, ఎస్ఎస్ఓ జి.శైలజా తదితరలు పాల్గొన్నారు.

### పరీక్షప్యాడ్ల పంపిణీ

**కొణిజర్ల:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతిలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఇంఫాక్ట్ మోటివేషనల్ స్పీకర్ ఆకుల వెంకటేశ్వర్లు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. అనంతరం బాలాజీ ఎస్టేట్ ఖమ్మం అధినేత వత్సవాయి రవి అందజేసిన పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాయల శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ చల్లా నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### తల్లీ కుమార్తె అదృశ్యంపై కేసు నమోదు

**తల్లాడ:** తల్లీకుమార్తె అదృశ్యమయిన ఘటనలో తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన యాకుబ్‌మియా ఈనెల 12న ఖమ్మంలో చదువుతున్న తన పెద్దకుమార్తెను చూసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో తాను సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తన భార్య షేక్ మోనా, చిన్న కూతురు సన కన్పించలేదు. చుట్టు పక్కల గ్రామాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకి దొరకకపోవడంతో యాకుబ్‌మియా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# రహదారులకు మహర్దశ

- కల్లూరు మండలంలో రోడ్ల నిర్మాణానికి రూ.6.30కోట్లు
- ఎర్రబోయినపల్లి బ్రిడ్జి నిర్మాణానికీ నిధులు
- మెరుగుపడనున్న రవాణా సౌకర్యం



లింగాల, ఎర్రబోయినపల్లి మధ్య బ్రిడ్జి నిర్మించనున్న ప్రాంతం



బీటీ రోడ్డు నిర్మించనున్న ఎర్రబోయినపల్లి- చెన్నూరు రహదారి

**కల్లూరు రూరల్:** కల్లూరు మండలంలోని ఎర్రబోయినపల్లి, లింగాల, చెన్నూరు, చంద్రుపట్ల, మెన్నవెల్లి గ్రామాల మీదుగా ఏపీ సరిహద్దు వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ రహదారుల నిర్మాణానికి రూ.6.30కోట్లు కేటాయించడంతో పనులు పూర్తయితే ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. అలాగే, పలు గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేలా రూ.1.10 కోట్ల వ్యయంతో ఎర్రబోయినపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. అనేక గ్రామాలకు వెళ్లేందుకే కాకుండా ఎర్రబోయినపల్లి, లింగాల మీదుగా ఏపీలోని తిరువూరుకు వెళ్లాలంటే ఇదే దగ్గరి దారి. కానీ ఇన్నాళ్లు సరైన రహదారి లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తమవుతోంది.

**నిధులు ఇలా...**

రహదారుల నిర్మాణానికి మంజూరైన నిధుల వివరాలిలా ఉన్నాయి. పాత ఎర్రబోయినపల్లి నుండి చెన్నూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని రూ.4 కోట్లతో చేపడతారు. అదే విధంగా కొత్త ఎర్రబోయినపల్లి నుంచి చంద్రుపట్ల గ్రామ పంచాయతీ వరకు రూ.1.20 కోట్లతో బీటీ రహదారి నిర్మించనుండగా లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాలను అనుసంధానిస్తూ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.1.10 కోట్లు మంజూరయ్యాయి.

**మెరుగుపడనున్న రవాణా..**

ఎర్రబోయినపల్లి, లింగాల, చెన్నూరు, చంద్రుపట్ల గ్రామ పంచాయతీలను అనుసంధానిస్తూ రహదారుల నిర్మాణం త్వరలోనే జరగనుంది. దీంతో కల్లూరు మండలంలోని అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. గతంలో నిర్మించిన బీటీ రోడ్లు పాడైపోవడంతో ఇన్నాళ్లు ప్రజలు, పంట ఉత్పత్తులను తీసుకెళ్లే రైతులు అవస్థ పడ్డారు. ఇప్పుడు నిధులు మంజూరైన నేపథ్యాన రహదారులు నిర్మించనున్నందున తమ ఇక్కట్లు తీరుతాయని చెబుతున్నారు.

#### రహదారులతో గ్రామాల అభివృద్ధి



రహదారుల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధి చెందుతాయి. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో రహదారులకు నిధులు మంజూరయ్యాయి. అనేక ప్రాంతాలకు వెళ్లేందుకు ఎర్రబోయినపల్లి కేంద్రం కావడంతో ఈ గ్రామం మీదుగా వివిధ గ్రామాలకు రహదారుల నిర్మాణం జరగనుంది.

– సింగిసాల పద్మ, సర్పంచ్, ఎర్రబోయినపల్లి

#### మెరుగుపడనున్న రవాణా సౌకర్యం



ఎర్రబోయినపల్లి, లింగాల గ్రామపంచాయతీల నడుమ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయం. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఆయకట్టు రైతులు తమ పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లేందుకే కాకుండా స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది.

– దేవరపల్లిపల్లి అరుణ, సర్పంచ్, లింగాల

## గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి



పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న కమల్‌రాజ్, తదితరులు

**చింతకాని:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తెలిపారు. మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమల్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకే నేరుగా మంజూరు చేసే నిధులతో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని కమల్‌రాజ్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్యశిబిరాన్ని నిర్వహించిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురిజాల ఝాన్సీ, జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మంకెన రమేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ మంగీలాల్, మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఐకేపీ ఏపీఎం తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ కుమార్, నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో జర్నలిస్టులకు పట్టాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములునాయక్

**వైరా:** అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్‌తో వైరాలో వారం రోజులుగా రిలేదీక్షలు నిర్వహిస్తుండగా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మంగళవారం దీక్షా శిబిరాన్ని సందర్శించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ స్థలాల లభ్యతపై సర్వే చేయించి నెలలోగా ఇళ్ల పట్టాలు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ విషయమై కార్యాచరణ చేపట్టాలని తహసీల్దార్ ఎన్.అరుణను ఆదేశించగా, ఎమ్మెల్యే హామీతో జర్నలిస్టులు దీక్షలు విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు పసుపులేటి మోహనరావు, కట్టా కృష్ణార్జునరావు, డాక్టర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుభిక్ష పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం



కరపత్రాలు అందజేస్తున్న సంభాని

**పెనుబల్లి:** ప్రజలకు సుభిక్షమైన పాలన అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాతకుప్పెనకుంట్ల, కొత్త కారాయిగూడెం, కొత్త కుప్పెనకుంట్ల, గ్రామాల్లో జెండా ఆవిష్కరించి, హాత్‌సే హాత్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించారు. రాహుల్ గాంధీ సందేశాన్ని, బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరిని కరపత్రాల ద్వారా గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, మండలాధ్యక్షుడు చెలికాని రాజబాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రామిశెట్టి మనోహర్ నాయుడు, మేకతొట్టి కాంతయ్య, వడ్లమూడి కృష్ణయ్య, గద్దె శ్రీను, ఈడా కమలాకర్‌రావు, కర్రి చిన్న బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ‘సమాచారం’ అందరి హక్కు



మాట్లాడుతున్న కమిషనర్ శంకర్‌నాయక్

**కారేపల్లి:** ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారం పొందటం అందరి హక్కు అని, సమాచార హక్కు చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ శంకర్‌నాయక్ తెలిపారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అధ్యక్షతన మంగళవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు, సమాచారం తెలుసుకునే వివరాలను వెల్లడించారు. అలాగే, విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరడం ద్వారా తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తూమాటి శ్రీనివాస్, ఎస్సై పి.రామారావు, అధ్యాపకులు దుర్గాప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**తల్లాడ:** రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలకేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన ఉద్దగిరి వెంకటకృష్ణారావు బైక్‌పై తల్లాడ రింగ్‌రోడ్డులో వస్తుండగా కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్రగాయలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి



పన్నుల వసూళ్లలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**సత్తుపల్లిటౌన్:** మున్సిపాలిటీలో ఇంటి పన్నులు, నీటి పన్నులు ప్రతీ ఒక్కరు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఇంటింటికి మున్సిపల్ కమిషనర్ కె.సుజాతతో కలిసి పన్నుల స్పెషల్ డ్రైవ్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు విస్తరణలో పనులను కొలతలు వేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, నరుకుళ్ల శ్రీనివాసరావు, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

### సంక్షేమమే బీజేపీ ధ్యేయం



యాత్రలో పాల్గొన్న రామలింగేశ్వరరావు

**పెనుబల్లి :** ప్రజాగోస బీజేపీ–భరోసా యాత్ర పెనుబల్లి మండలాధ్యక్షుడు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ... పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద, బడుగు , బలహీన వర్గాల అభ్యునతికోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పోయి బీజేపీ పాలన రావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, నాయకులు నాయుడు గోవర్ధన్, సుదర్శన్ మిశ్రా, ఓరుగంటి రాము, మహేష్, రాధాకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

### సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

**సత్తుపల్లిరూరల్:** మండల పరిధిలోని కాకర్లపల్లి పంచాయతీలో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు మంగళవారం సర్పంచ్ కంచర్ల రమాదేవి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ పెద్దిరాజు, పరిమి వెంకటేశ్వరరావు, బేతిని ప్రసాద్, సత్యనారాయణ, కొప్పుల రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

### ఆరోగ్య ఉపకేంద్రానికి స్థల వితరణ



దాతలను సన్మానిస్తున్న పాలకవర్గం

**చింతకాని:** మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గ్రామానికి చెందిన కేశరాజు వెంకట శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కేశరాజు శ్యామ్ సుందర్‌రావు, కోడలు వాణి మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా సుమారు 4 కుంటల స్థలాన్ని అందజేసిన సందర్భంగా దాతలను పంచాయతీ పాలకవర్గ సభ్యులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కాండ్ర పిచ్చయ్య, ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ బొర్రా ప్రసాద్‌రావు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### మెట్టాంజనేయస్వామికి ఏసీపీ పూజలు



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ

**సత్తుపల్లి:** పట్టణంలోని వేంసూరురోడ్‌లో గల మెట్టాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కల్లూరు ఏసీపీ బి.రామానుజం, సీఐ టి.కరుణాకర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మాధురి మధు, చీపు సురేష్, సాధు శివ, కేశవరెడ్డి, మాధవయ్య, దుర్గమ్మ పాల్గొన్నారు.

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



మెటీరియల్‌తో విద్యార్థులు

**సత్తుపల్లిరూరల్:** మండల పరిధిలోని సదాశివునిపాలెం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మంగళవారం పంపిణీ చేశారు. చీకటి సత్యనారాయణ రూ.7,500 విలువైన స్టడీ మెటీరియల్ అందజేయగా ప్రధానోపాధ్యాయులు ఎం.అజయ్‌కుమార్ అధ్యక్షతన సర్పంచ్ తుంబూరు సరస్వతి, వైస్ సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. తుంబూరు దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, నర్సయ్య, మాధవరావు, నాగేశ్వరరావు, కుమారి, వెంకటేశ్వరరావు, ఆసీఫ్, ఇబ్రహీం, సంగమేశ్వరరావు పాల్గొన్నారు.

## బిల్లులు రాక అవస్థలు పడుతున్నాం



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

**కారేపల్లి:** గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక, 8 నెలలుగా అవస్థలు పడుతున్నామని, అప్పులు తెచ్చి గ్రామ పంచాయతీ పాలనా విభాగాలను నిర్వహించాల్సిన దుస్థితి దాపురించిందని ఎంపీడీఓ చంద్రశేఖర్ ముందు సింగరేణి మండల పంచాయతీల సర్పంచ్‌లు తమ గోడు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు మాట్లాడుతూ.. బిల్లులు కాకపోవటంతో గ్రామ పంచాయతీల్లో నిర్వహించాల్సిన రోజువారి పనులను సైతం నిర్వహించలేక పోతున్నామని, గ్రామ ప్రజల ముందు తలెత్తుకోలేక పోతున్నామని, మల్టిపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేక, ట్రాక్టర్లో డీజిల్ పోయలేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. మండలంలో ఉన్న 41 గ్రామ పంచాయతీల్లో అందరు సర్పంచ్‌లు యువ సర్పంచ్‌లేనని, పంచాయతీలను అభివృద్ధి చేసే సత్తా ఉన్నా, బిల్లులు రాక పోవటంతో, బయట నుంచి అప్పులు తెచ్చి, ఆర్థికంగా చితికిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్యా రంగారావు, అజ్మీర నాగేశ్వరరావు, అజ్మీర అరుణ, హలావత్ ఇందిరాజ్యోతి, భూక్యా కల్పన, మొగిలి ఆదినారాయణ, బాణోతు సక్రు, ఎట్టి రజినిరామారావు, బాణోతు పద్మామోహన్, బాణోతు సంధ్యారాందాస్ పాల్గొన్నారు.

### బీటీ రోడ్డు పరిశీలన..



రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

**కల్లూరు రూరల్:** కల్లూరు నుంచి లక్ష్మీపురం(రాళ్ల బంజరు) గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రహదారిని పంచాయతీ రాజ్‌శాఖ ఎస్ఈ సుదర్శన రావు, ఈఈ చంద్రమౌళి మంగళవారం పరిశీలించారు. కల్లూరు నుంచి పెద్దచెరువు కట్ట మీదుగా లక్ష్మీపురం గ్రామం వరకు 4.2 కిలోమీటర్లు బీటీ రహదారిని రూ.1.15 కోట్లతో నిర్మించనున్నారు. అనంతరం ఎర్రబోయినపల్లి లో నిర్మిస్తున్న బీటీ రహదారులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డీఈఏ రాంబాబు, ఏఈ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

### ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**తల్లాడ:** మండలంలోని కుర్నవల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఇనుపనూరి మాణిక్యం కుటుంబానికి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి మంగళవారం రూ.50 వేల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... సొసైటీలోని ప్రతీ సభ్యుడికి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డి, ఇనుపనూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

**సత్తుపల్లిటౌన్:** పట్టణానికి చెందిన మచ్చా లక్ష్మణరావు(55) అనారోగ్యంతో మృతి చెందగా అతనికి ఇద్దరూ కుమార్తెలు కావటంతో చిన్న కుమార్తె దివ్య మంగళవారం అంత్యక్రియలు నిర్వహించింది. స్థానిక హిందూ శ్మశానవాటికలో దివ్య తలకొరివి పెట్టగా దహన సంస్కారాలు నిర్వహించారు.

### వర్గీకరణ చేయకుండా జాప్యం

**తల్లాడ:** బీజేపీకి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని ఎంఎస్పీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వర్‌రావు అన్నారు. తల్లాడలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. అధికారంలోకి ఎనిమిదేళ్లయినా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నేపల్లి అశోక్, కత్తిసాయి, రవీంద్ర, శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

### వ్యాధులపై అవగాహన



మధిర: అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

**మధిర:** సైకిల్ ఫర్ హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిరిపురం హైస్కూల్ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకులు శరత్ బాబు, భాస్కర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్యాన్సర్, నులిపురుగులు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

**ఎర్రుపాలెం:** మండలంలోని జమలాపురం గ్రామంలో మంగళవారం హెల్త్ సబ్‌సెంటర్‌లో అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ తదితర వ్యాధులపై ఆరోగ్య విస్తరణాధికారి జె.సదాశివరావు, హెల్త్ అసిస్టెంట్ దండెం సాయిరెడ్డి, ఏఎన్ఎం రత్నమాల రోగులకు, స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు, హెచ్ఎం టి.వెంకటేశ్వర్లు, సెక్రటరీ వరికూటి సురేష్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొణిజర్ల:** ఆజాదీకా అమృత మహోత్సవ్ లో భాగంగా మండల పరిధిలోని సింగరాయపాలెం లో పీహెచ్‌సీ కొణిజర్ల ఆధ్వర్యంలో జీవన శైలి వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో అవగాహన కోసం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ దొడ్డపనేని జ్యోతి, సీహెచ్ఓ మధుసూదనరావు, సెక్రటరీ రామకృష్ణ, ఏఎన్ఎం సుగుణ, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం..



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

**వైరా:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో తూము సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకులు ప్రజా సమస్యలు పరిష్కారానికి పాటు పడకుండా కేవలం తమ ఆధిపత్యాన్ని చాటుకోవడానికే నిత్యం రాజకీయాలు నడుపుతున్నారన్నారు. వైరాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వందపడకల ఆస్పత్రి, కలగానే మిగిలి పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు కిలారు శ్రీనివాసరావు, బాజోజు రమణ, నల్లమోతు వెంకటనారాయణ, డి.నాగేశ్వరరావు, పుష్పరాజ్యం, మజీద్ పాల్గొన్నారు.